# మనిషి విలువ



అమరావతిని రాజధానిగా చేసుకొని, వెంకటాద్రి నాయనింగారు పరిపాలన చేస్తున్నారు. వారికి, వారి బంధువర్గానికి కావలసిన సమస్త సంభారాలనూ దేవగుప్తుడనే వర్తకుడు సరఫరా చేస్తూ ఉండేవాడు.

దేవగుప్తుడు తెలివైనవాడు. వ్యాపారంలోని లగువు బిగువులన్నీ బాగా తెలిసినవాడు. అతనికి చాలా పడవలు కూడా ఉండేవి. ఆ పడవల మీద సరుకులను వేసుకొని ఇతర ప్రాంతాలకు వెడుతూ ఉండేవాడు. అక్కడ హెచ్చు ధరలకు అమ్మేవాడు. అక్కడ నుండి మన దేశంలో దొరకని కొన్ని సరుకులను తిరిగి నింపుకొచ్చి, ఇక్కడ లాభానికి అమ్ముతూ ఉండేవాడు.

ఈ లావాదేవీల వల్ల దేవగుప్తునికి క్షణం కూడా తీరుబాటు ఉండేది కాదు. వచ్చే పోయేవారితో అతని దుకాణమూ, కొఠారులూ కూడా తక్కిస మక్కిస లాడుతుండేవి.

దేవగుప్తునికి, ప్రభువుల వారికి మంచి పరిచయం ఉన్నది. నాయనింగారు కొన్ని విషయాలలో దేవగుప్తుని మాటకు ఎక్కువ విలువ కూడా ఇచ్చేవారు. ప్రభువుల ఆదరణకోసం వచ్చే వారిలో కొంత మంది - ముందుగా దేవగుప్తుని సంప్రదించి, మరీ వారి సలహాలను తీసుకొంటుండేవారు.

కావడానికి దేవగుప్తుడు లక్షాధికారే! అయినా, ఆయనలో దాన గుణం బొత్తిగా లేదు, సామాన్యులలో సామాన్యుడుగా ఆయన కనిపించే వాడు.

ఆయన్ను చూసిన వారెవరూ దేవగుప్తుడు లక్షాధికారి అని అనుకునేవారు కాదు. దేవగుప్తుని భార్యకు పేద సాదలంటే ఆదరాభిమానాలున్నప్పటికీ, ఆవిడ మాట సాగేది కాదు పాపం!

ఒకసారి కృష్ణానదికి విపరీతంగా వరదలు వచ్చాయి. నదికి రెండు వైపులా ఉన్న పల్లపు ప్రాంతాలన్నీ నీట మునిగిపోయాయి.

కొన్ని గ్రామాలకు గ్రామాలే వరదకు కొట్టుకుపోయాయి. నది నీటిమట్టం అమరేశ్వరస్వామి వారిఆలయ ప్రాకారాన్ని తాకుతున్నది. రాజధాని నగరం వరదపాలు కాకుండా కాపాడడం కోసం ప్రభువులు ఉత్తర్వులు జారీచేశారు. ప్రజలను సురక్షిత స్థానాలకు చేర్చ వలసిందిగా ఆదేశాలనిచ్చారు.

ఇంతటితో తమ బాధ్యత తీరిపోయిందని ప్రభువులు అనుకో లేదు. వారి ఆంతరంగిక సచివులైన ముమ్మనాచార్యుల వారూ అనుకో లేదు.

## 6

ప్రభుత్వోద్యోగులు ఎలా పని చేస్తున్నారో గమనించేందుకుగాను ప్రభువుల వారూ, ముమ్మనాచార్యుల వారూ మారువేషాలలో అమరేశ్వ రాలయం దగ్గర నదీ తీరాన అటూ ఇటూ తిరుగుతున్నారు ఇంతలోనే ఓ ప్రమాదం జరిగిపోయింది. దేవగుప్తుడు కాలుజారి నదిలో పడి పోయాడు.

కృష్ణానది సుడులు తిరుగుతూ దూర దూరా దేవగుప్తుని లకు తోసుకెడుతున్నది. దేవగుప్తుని కేకలు ఓ పల్లెవాడు విన్నాడు. అమాంతం నదిలో దూకి అతన్ని వొడ్డుకు చేర్చాడు. తాగిన నీటిని వెళ్ళకక్కించాడు. దేవగుప్తుడు తేరుకొన్నాక, ఆ పల్లెకారికి ఓ రాగి మాడను కానుకగా ఇచ్చాడు.

మారువేషంలో ఉన్న ప్రభువు ఆ రాగి డబ్బుకేసి చూసి ''ఇదేమిటి ?'' అని ఆశ్చర్యపోయాడు.

"ప్రభూ: తన విలువ ఏపాటిదో దేవగుప్తుడు స్వయంగా నిరూ పించుకొన్నాడు'' అన్నాడు ముమ్మనాచార్యుల వారు.

నాయనింగారు చిరునవ్వు నవ్వారు.

—o—